## చందాదారులు కండి!
## కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

12 సంచికలకు :: రు. 216 మాత్రమే!
(రు. 24 ఆదా!)
24 సంచికలకు :: రు. 408 మాత్రమే!
(రు. 72 ఆదా!)
36 సంచికలకు :: రు. 612 మాత్రమే!
(రు. 108 ఆదా!)
48 సంచికలకు :: రు. 816 మాత్రమే!
(రు. 144 ఆదా!)
60 సంచికలకు :: రు. 1020 మాత్రమే!
(రు. 180 ఆదా!)
100 సంచికలకు :: రు. 1500 మాత్రమే!
(రు. 500 ఆదా!)
జీవిత చందా : రు. 6000 మాత్రమే!

### విదేశీ చందా వివరాలు:

ఎయిర్ మెయిల్ ద్వారా
12 సంచికలకు
**US $ 54 (or) equivalent Ind. Rupees (US $ 18 ఆదా!)**
60 సంచికలకు
**US $ 250 (or) equivalent Ind. Rupees (US $ 110 ఆదా!)**
*జీవిత చందా :* **US $ 400 (or) equivalent Ind. Rupees**

గమనిక :విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

## చందా కూపను
(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు :..................................................................................
పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా : ...............................................................
...........................................................................................
...........................................................................................
ఫోన్ నెం. : పిన్

Sub. Code No.

Amount Rs..................................................................

D.D/Cheque/M.O. No : ......................... Date.................

To be drawn in favour of "**RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add Rs. **50/-** (for amounts upto Rs. 1000/-) and Rs.**65/-** (for amounts above Rs. 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

186

1-9-286/3,
విద్యానగర్,
హైదరాబాద్ - 500 044

Your e-mail ID : .................................................................




## పురస్కారం వివరాలు

ప్రత్యేక న్యాయనిర్ణేతలు ఎంపిక చేసిన కథలకు 'కథాపీఠం పురస్కారం' (రు.1,116/-) అందజేస్తున్నాము. దీంతోపాటుగా ఒక జ్ఞాపిక కూడా కథారచయితకు పంపడం జరుగుతోంది.

ఈ శీర్షికకు పరిశీలనార్థం కథలను ప్రత్యేకించి పంపవచ్చు. మాకు ప్రచురణార్థం అందిన కథల నుంచి కూడా ఈ పురస్కారానికి కథలను ఎంపిక చేయడం జరుగుతోంది.

ఈ పురస్కారాన్ని ఎవరైనా తమ తరఫునగానీ, తమవారి తరఫునగానీ అందజేయ వచ్చును. అందుకుగాను **రు.1500/-** పంపవలసి ఉంటుంది.

- సం.

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | ... | రు. 72-00 | రు. 60-00 |
| 2. | కథామహల్ - (1999) | 37 మంది రచయితలు | ... | రు. 116-00 | రు. 95-00 |
| 3. | నేనూ-చీకటి (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 4. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 5. | కథామహల్ - 2001 | 20 మంది రచయితలు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 6. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | ... | రు. 75-00 | రు. 60-00 |
| 7. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | ... | రు. 116-00 | రు. 95-00 |
| 8. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 9. | డా॥ చిత్తర్వు మధు కథలు | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 10. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 11. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 12. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | ... | రు. 150-00 | రు. 130-00 |
| 13. | గణిత విశారద *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 14. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 15. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 16. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 17. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 60-00 | రు. 50-00 |
| 18. | బంగారు రోజులు *(నవల)* | కవనశర్మ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 19. | నివేదన *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్ | ... | రు. 30-00 | రు. 25-00 |
| 20. | ఇరాక్ డైరీ | కవనశర్మ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 21. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | ... | రు. 100-00 | రు. 80-00 |
| 22. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 23. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 24. | వెన్నెల కురిసిన రాత్రి | అక్కినపల్లి సుబ్బారావు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 25. | కథ కంచికి.... | ఎం.ఎస్. ప్రకాశరావు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 26. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 27. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 28. | అర్ధానుస్వారం | ఎన్. తారక రామారావు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 29. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 30. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 31. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 32. | రమణీయం | అనామకుడు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 33. | కథావాహిని - 2006 | 27 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 34. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 35. | బంధం | ఆర్నాద్ కథలు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 36. | ఔనా...! | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 37. | చంద్ర కార్టూన్లు | చంద్ర | ... | రు. 120-00 | రు. 100-00 |
| 38. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | ... | రు. 150-00 | రు. 130-00 |
| 39. | ఐసిసియు (నవల) | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 40. | శీలమా అది ఏమి? | అనామకుడు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 41. | ఘోష | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 42. | శంఖారావం | తురగా జయశ్యామల | ... | రు. 80-00 | రు. 70-00 |
| 43. | వీరవిక్రమార్కము (అను)బొమ్మలు చెప్పిన కథలు | పాలెపు బుచ్చిరాజు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 44. | తెలుగు నాటక సాహిత్య-హాస్యరస పోషణ | ఎన్. తారక రామారావు | ... | రు. 150-00 | రు. 130-00 |
| 45. | నాకూ విశ్రాంతి కావాలి! | వి. రామలక్ష్మి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 46. | మీరు దొంగ కాదా మాస్టారూ! | కనుమూరి (కోడూరి) పద్మిని | ... | రు. 50-00 | రు. 40-00 |
| 47. | ముళ్ళ కుర్చీలు | ఎలక్ట్రాన్ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 48. | బై...బై... పోలోనియా! (నవల) | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 130-00 | రు. 110-00 |
| 49. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | ... | రు. 130-00 | రు. 110-00 |
| 50. | సైన్సు నడిచిన బాట *(విజ్ఞాన వ్యాసావళి)* | కవన శర్మ | ... | రు. 50-00 | రు. 40-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిస్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P.** పద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

సంపుటి : 8
సంచిక : 2
మే : 2008

186

రచన
ఇంటింటిపత్రిక

పేజీలు : 100
వెల :
రూ. 20/-

ముఖచిత్రం : తథాగతుని జననం     చిత్రకారుడు : బాలి



చిరునామా:1-9-286/2/P, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com   www.rachana.net*



సంపాదకీయం..... 5

## కథలు

అనువాద కథ :: హంతకుల తిరోగమనం — 25
హిందీ : మిథిలేశ్వర్
తెలుగు : కొమ్మా శివశంకరరెడ్డి

కథాప్రహేళిక కథ :: గాలి మళ్ళింది — 41
- యర్రమిల్లి విజయలక్ష్మి

కత్తెర - బి.పి. కరుణాకర్ — 47

ఫొటో స్టూడియో - రుక్మిణి — 49

అనగనగా ఒక మంచికథ ::

ది మెర్సీ కిల్లింగ్ - తెనాలి సుశీలాదేవి — 63

పరమార్థం - సునీల్ గూరి — 77

వేరుపురుగు - ఎమ్వీ రామిరెడ్డి — 80

అమ్మ కడుపు చల్లగా...! - వాడవల్లి చక్రపాణిరావు — 94

## ప్రత్యేక రచన

పెళ్ళి చూద్దాం రండి
- జొన్నలగడ్డ మార్కండేయులు — 19

## శీర్షికలు

ఉత్తర రచన — 6

పజిలింగ్ పజిల్ - సూచనలు — 7

పజిలింగ్ పజిల్ నిర్వహణ : డా॥ ఎన్. సురేంద్ర — 8

సాహితీ వైద్యం - వసుంధర — 56

## సీరియల్ రచనలు

గ్లేషియర్ - డా॥ మంథా భానుమతి — 12

మెలికల మరులు - ఎలక్ట్రాన్ — 34

రాణీగారి కథలు - సలీం — 86

అమెరికామెడీ కబుర్లు - వంగూరి చిట్టెన్ రాజు — 96

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు


వచ్చే సంచికలో కథకులు ::

**రాగతి రమ; గొర్రెపాటి శీను;**

**గన్నవరపు నరసింహమూర్తి; బి.రాంబాబు;**

**అనిసెట్టి శ్రీధర్; ఆకుండి సాయిరాం మొ॥**

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు

కవన శర్మ

అత్తలూరి నరసింహారావు

వసుంధర

కోడూరి శ్రీరామమూర్తి

కేతు విశ్వనాథరెడ్డి

డా. ఎన్. సురేంద్ర

వై. రాంబాబు & శాయి

డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**

పి.ఆర్. మార్కెటింగ్

1-2-559/సి, మొదటి అంతస్థు,

నల్లకుంట, హైదరాబాద్-44

ఫోన్: 040 -27612041

***సంపాదకుడు***

వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

**'యువ'** మాసపత్రిక సంపాదకులు శ్రీ చక్రపాణిగారు 24 సెప్టెంబర్ 1975న స్వర్గస్తులయ్యారు. అప్పుడు భానుమతీ రామకృష్ణగారు అరవైలలో రాసిన 'రంభా-చక్రపాణీయం'; 'చక్రపాణి ఇంద్రలోకయాత్ర' గుర్తుకొచ్చేయి. ఆవిడ రాసినట్లే ఆయన ఇంద్రలోకం వెళ్ళి ఉంటారనీ, ఒక చేత్తో సిగరెట్ టిన్, మరో చేతిలో వెలుగుతున్న సిగరెట్‌తో రంభతో పరాచికాలాడుతూ బెంగాలీ కథేదో చెప్తుంటారనీ సరదాగా చెప్పుకున్న గుర్తు. కథలంటే ఆయనకున్న ప్రేమ 'చందమామ'ను సృష్టిస్తే, పెద్దల కోసం 'యువ' మంచి మంచి కథలకు వేదిక అయింది. ఆయన తన కిష్టమైన బెంగాలీ నవలలను సంక్షిప్తంగా ప్రచురించేవారు. అది వేరే సంగతి. ఈ ఉపోద్ఘాతమంతా ఎందుకంటే ఆయన కథాభిరుచిని గౌరవించదలచి 'యువ' యాజమాన్యం 1977లో చక్రపాణి అవార్డు నెలకొల్పి దాన్ని వెంటనే యివ్వాలనుకుని ఆ యేదాది 'యువ'లో ప్రచురింపబడిన కథల నుంచి ఎంపిక చేయించారు. న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన శ్రీ ఇచ్ఛాపురపు జగన్నాథరావు, శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి గారలు ఎలక్ట్రాన్ రాసిన "నేను" కథను ప్రథమ చక్రపాణి అవార్డుకు ఎంపిక చేశారు. ఏప్రిల్ 1978లో అవార్డు ప్రదానం జరిగింది. ఆ మీదట 'యువ'లో ప్రచురింపబడిన కథల నుండే గాక, అవార్డు కోసం కథలను, నవలలను ప్రత్యేకించి ఆహ్వానించేవారు.

ఈ ఒరవడి మదిలో ఎక్కడో నిక్షిప్తమైన ఉండిపోయింది గాబోలు - 'కథావాహిని' సంకలనాల తయారీకి, 'కథాపీఠం' పురస్కారానికి ఎంపిక ప్రక్రియను నిర్ధారించేందుకు స్థూలంగా దోహదపడింది ఆ ఒరవడి. దీనిలో ఒక గొప్ప వెసులుబాటు ఉంది. ప్రసిద్ధులైన కథకులు చాలామంది పోటీలకు కథలు పంపరు (ఎవరి కారణాలు వారికుంటాయి మరి!). అలాంటి వారి కథలను పరోక్షంగా పోటీ ప్రక్రియలో యిమిడ్చి వారి నుండి వెలువడ్డ మంచి కథకు పురస్కారం అందించగలగడం మహద్భాగ్యంగా భావిస్తున్నాము. అడపాదడపా యిలాంటి అవకాశం లభిస్తుంటుంది. వారితో పాటుగా సమాన స్థాయిలో పురస్కారం అందుకుంటున్న కథకులు కొత్తగా రాస్తున్న వారు (లేదా) అంతగా ప్రాచుర్యం లేని వారూనూ. అయినా వారి కథల ప్రాశస్త్యం ప్రామాణికంగా పురస్కారాలు ఇవ్వడం జరుగుతోంది. ఇది అలాంటి వారికి గొప్ప సంతృప్తినీ, ఉత్సాహాన్నీ యిస్తున్న విషయం మాకు అవగతమయింది. తెలుగు కథకు సేవాభావంతో మేం చేయగలుగుతున్న మరో చిన్న ప్రయత్నం మాత్రమే యిది. ఈ 'కథాపీఠం' పురస్కారాన్ని అందిస్తున్న అనేకానేక మంది సాహితీప్రియులకు కథకుల తరపున మా కృతజ్ఞతాభివందనాలు!

**186**

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# ఉత్తర రచన



మార్చి, 2008 : పవని నిర్మల ప్రభావతిగారి రచన 'కొత్త ఇల్లు' కథ చక్కని ముగింపుతో ఆనందమయ జీవితానికి నిర్వచనంలా సాగింది. ఒక మంచి కథ చదివిన తృప్తినిచ్చింది.

– గిడుగు రాజేశ్వరరావు (పూణే)

శ్రీ చలంగారి "పొంటరితనం" కథ సేకరించి ప్రచురించినందుకు ధన్యవాదాలు. ఆ రోజుల్లో ఆ కథ పెద్ద దుమారమే లేపింది. శ్రీ చలంగారు విప్లవ రచయిత. ఆయన మైదానం కథ మీద శ్రీ ఎన్.గోపీకృష్ణగారి విశ్లేషణాత్మక కథ బాగుంది. ఒక విధంగా వంగ రచయిత (తనదైన శైలిలో) శరత్‌చంద్ర ఛటర్జీ స్త్రీలను ఉన్నత స్థానానికి చేర్చారు.శ్రీ చలంకు రెండు పార్శ్వాలు. ఆయన కథలను విశ్లేషించిన వారు స్త్రీలలో విశృంఖల త్వాన్ని ప్రకోపించాడని. రెండవది ఆయన స్త్రీలకు అవసరమైన మానసిక, శారీరక, సాంఘిక స్వేచ్ఛ ఇచ్చాడని. ఇది నా అభిప్రాయం ఆయన గురించి నా ఈ వాక్యాలు సూర్యునికి కాగడా చూపించడమే.

శ్రీ గురజాడవారి డైరీలు – ఒక పరిశీలన మెచ్చుదగ్గ ప్రయత్నం. ఇటువంటి పురాతన రచనలు సేకరించి ప్రచురించినందుకు ధన్యవాదాలు.

"స్మరణే సుఖం" మనకున్న ప్రత్యేక స్వరం ఉన్న ఏకైక గాయకుడు శ్రీ ఓలేటి వెంకటేశ్వర్లు గారు. ఆయన స్వరం కర్ణాటక సంగీతమే కాక హిందుస్థానీ సంగీతానికి గూడా అనువైనది. రచయిత రాసినట్లు మరిన్ని విషయాలు, విశ్లేషణలు సంగీతజ్ఞులు, విమర్శకులు రాస్తే ఆయన ప్రతిభకు మరింత ప్రాచుర్యం కలుగుతుంది.

– పెద్దాడ వెంకటేశ్వర్లు (సికానగర్)

మల్లాది రామకృష్ణశాస్త్రిగారనగానే మల్లెపూల చెండు గుబాళిస్తుంది. గులాబీల సురభిళ పరిమళం వెదజల్లబడుతుంది. సరసమైన కథలు వ్రాసిన చక్కని కథకుడాయన. 'కారణం' కథ ఒకప్పుడు ప్రతి యింట్లో ఉండే 'భాగోతమే' ఐనా క్రొత్తగా పెళ్ళయిన పిల్లని కాపురానికి పంపడానికిచ్చగింపని తల్లి– తన ఈ పరిణామాలకు క్రుంగిపోయే తండ్రి 'కాముడి'కి జన్మనిచ్చిన ఘనతను దక్కించుకున్నారు. ఉమాపతి గడుసువాడే అయినా – కామమ్మ తల్లి జడుపు పెట్టే స్వభావానికి నివ్వెరపోతూ వుంటాడు. చెన్నపట్నానికి కాముడి తల్లి అకస్మాత్తుగా వూడిపడి వాళ్ళ కాపురాన్ని కళ్ళారా గమనించింది. ఏదో అసంతృప్తి.

ఎవరో తనను ఎద్దేవా చేస్తున్నారనో ఎగతాళి చేస్తున్నారనో బాధ తెలియకుండా అనుభవిస్తుంటుంది. ఉమాపతి ఏం మాట్లాడినా తనను గురించి అవహేళనగా మాట్లాడుతున్నారన్న భావన ఆమెకు అసంతృప్తికి లోనుచేస్తుంది.

ఉమాపతి, కాముడూ ఒకచోట చెట్టాపట్టా లేసుకుని తిరగడం – వారి ముచ్చటనూ కాముడి తల్లి భరించలేకపోతుంది.

కాముడి తండ్రిని ఆమె అన్నివిధాలా చెండుకు తింటూ వుంటుంది.

మొండితనం – మంకుతనం – పెంకి ఘటమైన కాముడి తల్లికి ఆస్తిపాస్తులుగా మిగిలి పోయాయి.

ఉమాపతి,కాముడు ఆడిన నాటకం తిరోగమన ధోరణిలో నడిచి వారి కాపురానికి అసలుకే ఎసరు పెట్టింది.

రేపీ పాటికే వెతుక్కుంటూ వస్తాడనుకున్న 'ఉమాపతి' భార్య మొగం కూడా చూడడు.

ఆ అమ్మాయిని భర్త వదిలేసాడన్న పుకారు ఆ ఊరినీ వదలదు.

ఒక గ్రామీణ వాతావరణంలో ఒక చక్కనైన కథను బాగా నేర్పరితనంతో అందించిన శాస్త్రి గారికి శతసహస్ర నీరాజనాలు.

– రావెల పురుషోత్తమరావు(గుంటూరు)

కొన్ని వందల సంవత్సరాల క్రితం...

గౌతమ బుద్ధుడు ఒక సమావేశంలో ఉపన్యసిస్తుండగా... ఒకతను నిలబడి వినయంగా "స్వామీ సంప్రదాయం అనేది మార్పులకు లోనవుతున్నది కదా... నిరంతరం ఒకే సంప్రదాయాన్ని ఎలా ఆచరించాలి?" అని ప్రశ్నించాడు.

ఇందుకు సమాధానంగా – బుద్ధులు, "నాయనా సమాజం, వ్యక్తులు నిరంతర గతిశీలురు. అటువంటి సంప్రదాయం అనేది గతిశీలం కాదా... తరతరాలుగా ఒకే సంప్రదాయంను ఎలా అనుసరించగలం... మార్పులేనిది సంప్రదాయం కాదు... దాని గురించి విచారించపని లేదు."

"సత్తుబిళ్ళలు'' కథను చదివాక ఈ మాటలు గుర్తుకు వచ్చాయి.

వర్తమానంలో వ్యక్తులు తమ ఔన్నత్యంను సమాజం గుర్తించాలంటే ఓ ముసుగు అవసరమనుకుంటారు. అటువంటి ఓ అందమైన ముసుగే 'సంప్రదాయం' కూడా. సంప్రదాయానికి సరైన నిర్వచనం ఏమిటి? గోఖలే, వర్మల గురించి తెలియనప్పటికీ వారి ఆర్థికస్థితిని చూసి గొప్ప సంప్రదాయ కుటుంబమని అనుకొని రమేష్ తదితరులు వారి వారి కుటుంబాలలోని వ్యక్తుల ప్రవర్తన గురించి తెలియగానే ... తామే గొప్ప సంప్రదాయవాదులమని 'అటువంటి వారి' సమాధానాలు తమకనవసరమని చెప్పారు. ఇటువంటి వారంతా 'సత్తుబిళ్ళలే'... వీరికి కాని... వీరి మాటలకు కాని వీరు ఆచరించే సంప్రదాయానికి కాని విలువ ఇవ్వనవసరం లేదు.

కథ కొంచెం సాగినట్లనిపిస్తుంది. సుందరం పాత్ర ప్రవేశపెట్టినప్పుడే, అతను కాదంబరి భర్త అని తెలిసిపోయినట్లుంది. కథనంలో అక్కడక్కడ వివరించిన వర్ణనలు బాగున్నాయి. గాంభీర్యతను ప్రదర్శించి, కథకు మంచి 'రీడబిలిటీ' తెచ్చాయి. రచయిత వాస్తవ పరిస్థితులను పాత్రల చుట్టూతా ఉండే వాతావరణంను (నేపథ్యంను) చక్కగా వర్ణించి పాఠకుడు కథలో లీనమయేలా చేశారు. కొన్ని సందర్భాలలో కథలో ఉండే ముఖ్యమైన విషయం ప్రక్కదారి పట్టినట్లుగా కనిపిస్తుంది. బహుశా పాఠకులకు అవసరమైన 'సస్పెన్స్'ను అందించడం కోసం ఈ టెక్నిక్‌ను రచయిత వినియోగించి ఉండవచ్చునిపించింది.

ఏదిఏమైనా మంచికథను అందించిన రచయితకు అభినందనలు.

– భమిడిపాటి గౌరీశంకర్ (నరసన్నపేట)

❖

## నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!

శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. ఇటీవలే 'గుడి' నవలను, నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనగనగా ఒక మంచి కథ; అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో, తనకు నచ్చిన, రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. మొదటగా ఏప్రిల్'08 'రచన'లో ప్రచురింపబడిన – **నాలుగు దినాలు :: కవనశర్మ; ప్రాజ్ఞి :: పొన్నాడ కుమార్** కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!

బహుమతి ప్రదాత అందజేసిన చెక్కులను కథారచయితలకు పంపడం జరిగింది.

– సంపాదకుడు

# పజిలింగ్ పజిల్



## సూచనలు

ఇవి అంత సాదాసీదా పజిళ్ళు కావు గనుక క్రాస్‌వర్డ్ పజిళ్ళ పూరణ విషయంలో ప్రాథమిక దశలో ఉన్న పాఠకులకు ఉపయుక్తంగా ఉంటాయని భావించి ఇవ్వబడుతున్న సూచనలివి.

క్రాస్‌వర్డ్‌లలో ఇవ్వబడే ఆధారాలు సాధారణంగా రెండు రకాలు - Plain clues లేక easy clues (సాధారణ ఆధారాలు) అనేవి మొదటి రకమైతే Cryptic clues (నిగూఢ ఆధారాలు) అనేవి రెండవ రకం. సాధారణ ఆధారాలు సూటిగా, సాదా సీదాగా ఉండడం వల్ల సమాధానాలు రాబట్టడం అంత కష్టం కాకపోవచ్చు. చాలావరకు ఇవి పొట్టిగా ఉండి సమానార్థక పదాలను, లేక సంబంధిత పదాలను సమాధానాలుగా కలిగి వుంటాయి. అందుచేత వీటిలో వినోదం పాలు తక్కువ. ఇక నిగూఢ ఆధారాలు తికమక పెట్టేవి కనుక వీటికి సమాధానాలు కనుక్కోవడం అంత సులభం కాకపోవచ్చు. కానీ వీటిలో వినోదం ఎక్కువ. Anagramsను అర్థం చేసుకుని సాధించడం పజిల్ పూరణలో ఒక ముఖ్యమైన విషయం. ఏ పదంలోని అక్షరాలనైతే తారుమారు చేయగా మరొక కొత్త పదం ఏర్పడుతుందో ఆ మొదటి పదాన్ని anagram అంటారు. (ఉదాహరణకు - **నవల** - వలన) ఈ పజిళ్ళలో ఇవి పుష్కలంగా ఉండడాన్ని పాఠకులు గమనించవచ్చు. Anagramకు సరైన పదం నాకు తెలిసింతవరకు తెలుగులో లేదు. Anagrams మాత్రమే కాక ఆధారాలలోని పదాలకు, అక్షరాలకు, వాటి క్రమానికి రకరకాల మార్పులు చేసి అక్షర కేళి (word play) జరిపే అవకాశం ఉంటుంది ఈ నిగూఢ ఆధారాలలో.

ప్రాథమిక దశలో ఉన్నవాళ్ళకు నిగూఢ ఆధారాలు గందరగోళంగా ఉండి చిరాకు తెప్పిస్తే పజిళ్ళతో బాగా పరిచయమూ, వాటిని పూరించడంలో అనుభవమూ ఉన్నవాళ్ళకు సాధారణ ఆధారాలు చప్పగా, పసలేని విధంగా (uninteresting గా) తోస్తాయి. రెండు రకాల వాళ్లకూ మనోరంజకంగా ఉండేలా ఒక మధ్యేమార్గాన్ని అవలంబిస్తున్నాను నేను. అదేమిటంటే నిగూఢ ఆధారంలోనే ఒక భాగమైన సాధారణ ఆధారాన్ని వీలును బట్టి Italic typeలో ముద్రించే ఏర్పాటు చెయ్యడం. సాధారణ పాఠకులు కనుక్కోవలసిందల్లా ఈ Italic typeలలో ఉన్న వాటికి సమానార్థక లేక సంబంధిత పదాలు. ఇక నిగూఢత (crypticity) ఇష్టం ఉన్నవాళ్లు మొత్తం ఆధారాన్ని చదువుకోవాలి.

విజ్ఞానం కాక వినోదమే ప్రధానంగా భావించి తయారుచేయబడ్డ పజిళ్ళు ఇవి. సాధ్యమైనంత వరకు నిఘంటువు అవసరం లేకుండానే పూరించగలిగేలా ఉండాలన్నది కూడా నా అభిమతం. మరొక్క విషయం. నిగూఢ ఆధారాల విషయంలో ఎక్కువ వరకు అర్థం ప్రకారం పోకుండా ఆధారాలలోని పదాలను, అక్షరాలను జాగ్రత్తగా పరిశీలిస్తేనే సమాధానం దొరకుతుందని మరిచిపోవద్దు.

**ఇక సాగండి - పజిల్‌ను పూరించే దిశగా. ఆల్ ది బెస్ట్!**

**- డాక్టర్ ఎన్. సురేంద్ర**

ప్రత్యేక రచన



# పెళ్ళి చూద్దాం రండి

డా॥ జొన్నలగడ్డ మార్కండేయులు

"భోజనం బాగుంది. ఏర్పాట్లు అదిరిపోయాయి. ఏం జనం వచ్చారు. పెళ్ళి బాగా జరిగింది."

ఎప్పుడు ఎక్కడ -- అది గొప్పవారింట్లో కావచ్చు, సామాన్యుని ఇంట్లో కావచ్చు ప్రతివారు అప్రయత్నంగా పెళ్ళికి వెళ్ళి తిరిగివస్తూ పలికే మాట ఇది. మరి పెళ్ళంటే ఇంతేనా? మనము వెళ్ళింది పిల్లపాపలతో కళకళలాడండని దంపతులను ఆశీర్వదించిరావడానికి. ఆ సమయంలో పెళ్ళివారు చేసిన ఏర్పాట్లు మెచ్చుకునే మనము ఓపిక పట్టి పెళ్ళి తంతు గమనిస్తే ఆతంతు అనుభవము పెళ్ళి పీటల మీద కూర్చున్న దంపతులకు మాత్రమే పరిమితమైపోకుండా పెళ్ళయిన,పెళ్ళి కాబోతున్న దంపతులకు మధురానుభూతిని కలిగించి తీరుతుంది.

**గత(కల)కాలం ముచ్చట్లు:** పెళ్ళంటే ఒకప్పుడు పదహారు రోజుల పండుగ. తరువాత ఐదు రోజులు. ఇప్పుడొక రోజు పండుగగా మాత్రమే జరుగుతుంది. ప్రయాణ సౌకర్యాలు లేని రోజులలో అప్పటికప్పుడు ఎలాగోలాగ పెళ్ళికి చేరుకో గలిగిన లేదా ఆలస్యంగా చేరుకున్న బంధువులు అసంతృప్తితో బాధపడకుండా ఎక్కువ రోజులు అందరితో కలసిమెలసి సరదాగా ఉండడానికి పదహారు రోజులు పరిమితి పెట్టారు. ఇప్పుడు విశ్వమే క్షణాలలో చుట్టి రాగలము. పదహారు రోజులవసరములేదు. పెళ్ళిపీటల మీద కూర్చున్న దంపతులు, బ్రహ్మముడి పడి పీటల మీది నుంచి లేచేవరకు ఉంటే పదహారవ పండగ రోజున కూడ ఆశీర్వదించినట్లే!

**వధూవరులు మధురానుభూతి:** వధువు అంటే పెళ్ళి కూతురు. వరుడు అంటే పెళ్ళి కొడుకు. స్త్రీ, పురుషులిరువురికీ జీవితంలో ఏ పెళ్ళికి హాజరైనా పెళ్ళయిన నాటి తమ పీటల మీద కూర్చున్న ముహూర్తసమయ మధుర స్మృతిని గుర్తు చేయగల మనోహరాకృతులు నవ వధూవరులు. కనువిందుచేస్తూ జ్ఞాపకాల పందిరి కింద మనల్ని కూర్చోబెట్ట గలుగుతున్న పీటల మీద కూర్చున్న వధూవరుల అనుభూతిని గమనిద్దాము. పెళ్లికాని యువతీయువకులలో గిలిగింతలు పెట్టే ఈ జంట వెనుక చాలాపెద్ద పరివారమే ఉంటుంది.

ప్రేమించి పెళ్ళిచేసుకున్నా, లేక మేనత్త మేనమామ పబిడ్డలైనా లేదా పరిచయస్థులవడము కారణముగాకాని, అసలు ముక్కూ, ముఖము తెలియకపోయినా పెళ్లి పేరుతో ముడిపడే సంసార బంధం బ్రహ్మ రాసిపెట్టి ఉంటాడని మన నమ్మకము. అందుకే ఊహించినా, ఊహించకపోయినా వధూవరుల మధ్య అడవి ఉసిరి, సముద్రపు ఉప్పు కలిసిన రీతిగా పెళ్ళిసంబధం నిశ్చయమవుతుంది. ఈ మధుర క్షణమే నిశ్చయతాంబూలాల కార్యక్రమము.

**నిశ్చయతాంబూలాలు:** వధూవరులు ఒకరికొకరు తెలిసున్నా లేక పెద్దలు ఇష్టపడి ఒకటి చేస్తున్నా ఇద్దరు స్త్రీపురుషుల మధ్య దాంపత్య ధర్మము ఏర్పడి దంపతులవడానికి స్థిర నిర్ణయం చేయడానికి పెద్దలు సమావేశమయ్యే మంచిరోజు ఇది. ఈరోజు నుంచే పెళ్ళయేవరకూ వధువు తరపు బంధువులు, పెద్దలు ఆడపెళ్ళివారు గాను, వరుడి తరపు బంధువులు, పెద్దలు మగపెళ్ళివారుగాను వ్యవహరించుకుంటూ ఉత్సాహ పూరిత వాతావరణాన్ని కల్పించుకుంటారు. పెళ్ళి తంతుకు ఇరుపక్షాల వారి బంధుమిత్ర సపరివరమూ వస్తారు కాబట్టి ఖర్చులు తప్పనిసరి. సుసంపన్నమైన ఒకప్పటి తరం అరమరికలు లేకుండ సంతోష మానసంతో చేపట్టిన పెళ్ళి తంతు, దానికయ్యే ఖర్చు సంప్రదాయమై కట్నకానుకలపేర నేడు భారంగా అనిపిస్తున్నప్పటికి సరిపెట్టుకునే ధోరణిలో ఉంటాము కాబట్టి వాటి మంచి, చెడు జోలి మనకొద్దు. పిండి కొలదీ రొట్టె కదా!. ఇచ్చిపుచ్చు కోవడాలు ఎలా ఉన్నా ఒక జంటను వంశాభివృద్ధిచేయమని కోరుతూ ఇరుతరపుల వారు అరటి పండు, వక్కలు తమలపాకుల్లో పెట్టి ఒకరికొకరు అందించుకుని సుముహూర్తము నిర్ణయించడమే నిశ్చయ తాంబూలాలు. అందుచేత దంపతులవడము వెనక ఉండే మగ, ఆడ పెళ్ళివారి సరదాల సంబరాలు మాత్రమే పరిశీలిద్దాము.

**మగపెళ్ళివారు :**

**వియ్యంకుడు:** ఈయన భారత రాజ్యాంగము లోని రాష్ట్రపతి లాంటి పాత్రను కత్తి మీద సాములా నిర్వహిస్తాడు. మగపెళ్లి

(మిగతా భాగం పత్రికలో చదవండి)

# రాచకొండ రచనా పురస్కారం

రాచకొండ విశ్వనాథశాస్త్రిగారి రచనా మార్గాన్ని అనుసరించి కథా రచనలు చేసిన, చేస్తూ ఉన్న రచయితలకి ప్రతియేటా పురస్కారంగా 5000 రూ॥; దారి, వసతి ఖర్చులకుగాను 1000 రూ॥ - వెరసి అక్షరాల 6000 రూ॥ ఇవ్వటానికిగాను "*రాచకొండ రచనా పురస్కార సమితి*" ఏర్పడింది. దీనికి అధ్యక్షులు కాళీపట్నం రామారావుగారు, కార్యదర్శి 'రచన' శాయిగారు, కోశాధికారి కవనశర్మగారు. ప్రతీ సంవత్సరం సాహితీ అభిమానులు సూచించిన పేర్లను పరిశీలించి పై ముగ్గురు పురస్కారం ఎవరికివ్వాలన్నది నిర్ణయిస్తూ వస్తున్నారు. ఇప్పటికి 1998లో భూషణం గారికి; 1999లో (శ్రీమతి) బీనాదేవిగారికి; 2000లో పతంజలిగారికి; 2001లో కేతు విశ్వనాథరెడ్డిగారికి; 2002లో డా॥ కేశవరెడ్డిగారికి; 2003లో వివినమూర్తిగారికి, 2004లో సాదం జయరాంగారికి; 2005లో సింగమనేని నారాయణగారికి; 2006లో "అర్నాద్" గారికి; 2007లో తుమ్మేటి రఘోత్తమరెడ్డిగారికి ఈ పురస్కారాలు ఇచ్చాం. 2008కి గానూ ***'తాడిగిరి పోతరాజు'గారు*** ఈ పురస్కారానికి ఎంపిక చేయబడ్డారు. జూలై 2008లో హైదరాబాదులో జరిగే సభలో ఈ పురస్కారం అందజేయడం జరుగుతుంది.

అభిమానులిచ్చిన విరాళాల్లో ఖర్చులు పోనూ మిగిలిన సొమ్ము **FD** లలో వేస్తున్నాం. ఇప్పటికి 51,500 రూ॥ వేసాం. విశాఖపట్నం - ద్వారకా నగరంలో ఉన్న కెనరా బ్యాంక్‌లో **(SB A/c No 2183)** "*రాచకొండ రచనా పురస్కారం*" పేరిట **Account** ఉంది.

## తెలుగు కథాభిమానులకో విన్నపం

ఈ పురస్కార నిధి విషయంలో మీకు తోచిన సహాయం అందజేయ మని అర్థిస్తున్నాం. చెక్కులు, డ్రాఫ్టులు "**రాచకొండ రచనా పురస్కారం**" పేరిట, "విశాఖపట్నం"లో చెల్లింపబడే విధంగా, పంపమని కోర్తున్నాం.

మాలో ఎవరికైనా మీరు నేరుగా మీ విరాళం అందించవచ్చు

| **కాళీపట్నం రామారావు** | **వై. వి. ఎస్. ఆర్. ఎస్. తల్పశాయి** | **కవన శర్మ** |
|---|---|---|
| విశాఖ బ్యాంక్ | 1-9-286/3, | H.No. 53, 6th Main, |
| 'ఎ' కాలనీ | విద్యానగర్ | తాతానగర్, కొడిగె హళ్ళి, |
| శ్రీకాకుళం - 532 001 | హైదరాబాద్ - 500 044 | సహకార్ నగర్ (పోస్ట్) |
| | | బెంగుళూరు - 560 092 |

## అనగనగా ఒక మంచి కథ...



### 1979లో చక్రపాణి అవార్డు పొందిన కథ

# ది మెర్సీ కిల్లింగ్

## తెనాలి సుశీలాదేవి

కాలసర్పాలు నన్ను పెనవేసుకుంటున్నట్టు, నా మెడకు చుట్టుకుంటున్నట్టు అనిపించింది. బలవంతాన తెరవబోయినా నిద్రమత్తుతో రెప్పలు విడివడడం లేదు. నా ముఖానికి దగ్గరగా అవి బుసకొడుతున్నట్టు నా ముఖమంతా వెచ్చని ఆవిరి. 'చురుక్కు' మని పెదవి మీది కాటు....

చప్పున కళ్ళు తెరిచాను. నిద్రమత్తు క్షణంలో దిగిపోయింది. నన్ను పెనవేస్తున్నదీ, నా ముఖం మీద వెచ్చని ఆవిర్లు చిమ్ముతున్నది, పెదవులపై కాటువేస్తున్నది కాలసర్పం కాదు. మనిషి, మగవాడు... నా భర్తే.... అయినా...

ఒక్క విసురుతో ఆయన్ని విడిపించుకుని రెప్పపాటులో మంచం దిగి నించున్నాను. నా కళ్ళు బెదురుగా చుట్టూ చూశాయి. రాత్రి మంచం మీద నాతో పాటు పడుకున్న మంగళ...

ఆయన ముఖంలోకి గుచ్చి గుచ్చి చూశాను. నా భావం అర్థమయినట్లే వుంది. 'నా గదిలో కెళ్ళి పడుకోమన్నాను.' నవ్వు పులుముకుంటున్నారు.

నాకు ఒళ్ళు కంపరం పుట్టింది. ఆయన మీదే కాదు, నా మీదే నాకు అసహ్యం వేసింది. నా ఒళ్ళంతా సిగ్గుతో, అవమానంతో కుంచించుకుపోతున్నట్టు అనిపించింది.

"ఛీ.... ఛీ.... ఏం మనిషి మీరు? దాన్ని పక్క గదిలోకి పంపి మీరు తలుపులు మూసుకుని లోపలికి రావటానికి సిగ్గుగా అనిపించటం లేదూ?" నా కళ్ళ నిండా అసహ్యం ఆయనకి కోపం తెప్పించింది.

"సిగ్గా.... ? ఎందుకు? నేను కాని పని చేయటం లేదు. పరాయి వాళ్ళ గదిలోకి దొంగతనంగా దూరటంలేదు."

"అయితే మాత్రం, మాంసం తింటున్నాము కదాని ఎముకలు మెడలో వేసుకొని తిరగటం లేదు ఎవరూ. వయసులో వున్న కూతురిని బయటికి పంపి పెళ్ళాం పక్కలో చేరి... ఛీ ఛీ."

"అది వయసులో వుంది కదాని నన్ను ముసలివాడు కమ్మంటావా? నాకూ వయసుంది, యౌవనం వుంది, శక్తి సామర్థ్యం వున్నాయి. వీటన్నిటినీ మించి శరీరం మండించే కోరిక వుంది. అది తీర్చటానికి భార్య వుంది. పురాణమంతా అనవసరం. యిలా రా..."

"వద్దు, నా కిష్టంలేదు" కరుగ్గా సమాధానం చెప్పాను.

"నీ బోడి యిష్టం ఎవరిక్కావాలి. అయినా యిలా మంచం మీదికి వచ్చావంటే దానంతటదే యిష్టమైపోతుంది" ఆయన కళ్ళలో తృష్ణ. అది నన్ను కాలుస్తుందా అనేట్టు. ఆ కళ్ళు తినేస్తాయనేట్టు వున్నాయి.

"నేను రాలేను. అసలు నాకు.."

"ఏమిటే బెట్టు చేస్తున్నావు. మొగుడు పిలుస్తూంటే లక్ష్యం లేనట్టు ఏమిటా పెడసరితనం" అంటూ చప్పున మంచం మీంచి వంగి... నా కొంగు అందుకొని... ఆ తరువాత కొన్ని నిముషాల పాటు నాకు లభించిన శారీరక సుఖం ఏమిటో తెలియలేదుగానీ ఆ కాసేపు కొన్ని యుగాలన్నట్టు చిత్రవధ అనుభవించాను మానసికంగా.

"చూడండీ! యిదేం బాగోలేదు. వయసులో వున్న పిల్ల కోరికలను చంపుకుంటూ, కుమిలి కుమిలి పోతూంటే మీరిలా...."

గుర్రుకొడుతున్న ఆయన్ని చూసి అసహ్యం వేసింది. నా నిస్సహాయ స్థితికి దు:ఖం ముంచుకొచ్చింది.

'మంగళ... నా మంగళ... నా తల్లి ఎక్కడ... ఎక్కడ...' బట్టలు సర్దుకుని తల సవరించుకుని మెల్లిగా తలుపులు తెరచుకొని వెళ్లాను. ముందుగది తలుపు తోశాను.



లోపల గడియపెట్టినట్లుంది. లైటు వెలుగు తున్నట్టు తెలుస్తోంది. గదిలోంచి పెరటివైపు కున్న కిటికీ కేసి నడిచాను. కిటికీ తలుపులు పూర్తిగా మూసిలేవు. లోపలికి చూసిన నేను నిశ్చేష్టురాలనై పోయాను. లోపల.... మంగళ... గాడ్రెజ్ బీరువాకున్న నిలువు టద్దం ముందు నించుని వుంది. దాని ఒంటి మీద వుండాల్సిన బట్టలు మంచం మీద కుప్పగా వేసి వున్నాయి. నగ్నంగా వుంది. రెండు చేతులు రొమ్ముల మీద కప్పుకుని.... వుద్రేకంతో రొప్పుతోంది. తీస్తున్న ఆ వూపిరి వేగానికి దాని ఒళ్ళు పొంగుతోంది. ఏహ్యం కలిగిస్తున్న ఆ దృశ్యాన్ని ఎంతసేపో చూడలేకపోయాను.

'మంగళా' తలుపులు తట్టాను. అవి తెరుచుకోడానికి కాసేపవుతుందని నాకు తెలుసు.

తలుపులు తీసిన మంగళ నాకేసి చూసింది. ఆ చూపు గురిచూసి వేసిన బాణంలా నాకు గ్రుచ్చుకుంది. మరుక్షణం ఆ కళ్ళు కిందికి వాలిపోయాయి.

"ఏమ్మా...."

ఏదో అనబోయింది. ఆ కంఠస్వరంలో తడబాటు, గాబరా, పిరికితనం. సన్నగా వణుకుతోంది నిలువెల్లా. ఆదరాబాదరా చుట్టబెట్టుకున్నట్లు అస్తవ్యస్తంగా బట్టలు నన్ను చూడటానికి తనెంత సిగ్గుపడుతుందో అంతకు రెట్టింపు అవమానంగా వుంది నాకు.

"అబ్బ! ఈ గదిలో హాయిగా వుందే మంగళ. కిటికీలోంచి గాలి ఎంత చల్లగా వీస్తుందో, పడుకుందాం రా"

అతుకులేస్తున్నట్టున్నాయి నా మాటలు. మౌనంగా అనుసరించింది. ఆ పెద్ద మంచం మీద యిద్దరం పక్క పక్కనే పడుకున్నాం. ఒకర్నొకరం చూసుకోటం లేదు. యిద్దరం కళ్ళు మూసుకునే వున్నాం. కాని యిద్దరికీ తెలుసు అది నిద్ర కాదని, మూసిన ఆ రెప్పల వెనుక ఎదుటి కళ్ళు కలతతో చెదురుతున్నాయని.

వలపును పెంచుకుంటూ ఆనందం పంచుకుంటూ అనుభవాలను జుర్రుకుంటూ ఈ పరుగులో అలిసిపోయి వున్నదాన్ని నేను. వాటిని అందుకోవటం కోసం యిటీవలే పరుగు ప్రారంభించిన వుత్సాహం దానిది. కాని ఎంత చిత్రం? భగవంతుడు ఎంత నిర్దయుడు? ఎంత కసాయివాడు?

అలసిపోయి వున్న నన్ను యింకా పరుగులు తీయిస్తున్నాడు. కాని వుత్సాహంతో ముందుకు వురికిన నా మంగళ .... మంగళకు ఏ రాయి తగిలిందో, ఏ క్రూర శక్తి అడ్డుపడిందో.... బొక్క బోర్లా పడిపోయింది. ఆ ఆశలు, ఆ కోరికలు, ఆ ఆనందాలు, అనుభూతులు వూహల్లో మాత్రమే చవిచూడమని, జీవితంలో అనుభూతులే తప్ప యింక అనుభవాలకు తావులేదనే భయంకర సత్యం దాన్ని వెన్నాడుతూనే వుంది. జీవిత మాధుర్యానికి ఆ పిల్లను దూరం చేసింది. నుదుటి కుంకుమ తుడిచి దాని బ్రతుకే బండలు చేసింది. *(మిగతా భాగం పత్రికలో చదవండి)*


DD to be drawn in favour of "VAHINI BOOK TRUST"
payable at "HYDERABAD" and sent to :